


RNI NO. TELTEL/2014/61071

# జన తెలంగాణ

## తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :121 | శనివారం ఆగస్ట్ 22, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

## 22 మంది భారతీయులు ఉన్న రెండు నౌకలు హైజాక్

- 22 మంది భారతీయులు హైజాక్ ఘటనల్లో చిక్కుకున్నారు.
- 2 వాణిజ్య నౌకలు సముద్ర దొంగల వశం.
- సోమాలియా తీరంలో 'లుటుఫ్' హైజాక్.
- ఇందులో 6 మంది భారతీయులు.
- యెమెన్ తీరంలో 'ఎం.టి. సిబు 1' హైజాక్.
- ఇందులో 16 మంది భారతీయులు.
- నావికుల విడుదలకు చర్యలు కొనసాగుతున్నాయి.



యెమెన్, సోమాలియా తీరాల్లో వేర్వేరు ఘటనల్లో.. 22 మంది భారతీయుల తో ప్రయాణిస్తోన్న రెండు వాణిజ్య నౌకలను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు . ఈ విషయాన్ని సోమాలియా షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. పేజి 2లో ▶

## ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య 'అతి సాన్నిహిత్యం'..

### విద్యార్థుల ఫిర్యాదు



- మధ్యప్రదేశ్‌లో ఘటన వెలుగులోకి.
- ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య అతి సాన్నిహిత్యం.
- సమయానికి ముందే తరగతులు ముగింపు.
- విద్యార్థులను ఇళ్లకు పంపించినట్లు ఆరోపణలు.
- విద్యార్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు.
- విచారణలో సన్నిహిత సంబంధం నిర్ధారణ.
- ఇద్దరినీ వేర్వేరు పాఠశాలలకు బదిలీ చేశారు.

### పర్యటనపై కేంద్రం బ్రేక్

## రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దు



- మధ్యప్రదేశ్‌లో ఘటన వెలుగులోకి.
- ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య అతి సాన్నిహిత్యం.
- సమయానికి ముందే తరగతులు ముగింపు.
- విద్యార్థులను ఇళ్లకు పంపించినట్లు ఆరోపణలు.
- విద్యార్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు.
- విచారణలో సన్నిహిత సంబంధం నిర్ధారణ.
- ఇద్దరినీ వేర్వేరు పాఠశాలలకు బదిలీ చేశారు.

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన రద్దయింది. కేంద్ర విదేశాంగశాఖ అనుమతి నిరాకరించడంతో పర్యటన రద్దు చేసుకున్నట్టు సమాచారం. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి లండన్ పర్యటనలో ఉన్నారు.

ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 23న లండన్ నుంచి అమెరికా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో లండన్ నుంచే హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు సంబంధించి ప్రొటోకాల్ నిబంధనల ప్రకారం.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి యూకే, యూఎస్ పర్యటనకు చాలా రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. అయితే, యూకే పర్యటనకు మాత్రమే విదేశాంగశాఖ అనుమతించింది. అమెరికా పర్యటనకు అనుమతివ్వలేదు.

**దిగ్భ్రాంతికి గురిచేసింది: సీఎం రేవంత్‌రెడ్డి**

యూఎస్ పర్యటనకు కేంద్రం అనుమతించకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. తన పర్యటనకు రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించారని పేర్కొన్నారు. రాజకీయ కోణంలో పర్యటనను అడ్డుకోవడం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. " కేంద్ర నూతన విద్యా విధానాన్ని అమలు చేయటమే నా లక్ష్యం. తెలంగాణకు అత్యుత్తమ విద్యాసంస్థలు తీసుకురావడమే నా లక్ష్యం. ప్రపంచస్థాయి సంస్థలను తీసుకురావటమే పర్యటన ఏకైక ఉద్దేశం. నా విదేశీ పర్యటన వికసిత్ భారత్‌కు దోహదపడుతుందని భావించా. దేశ నిర్మాణం కోసం రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలని నమ్ముతాను" అని సీఎం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరో వైపు.. అమెరికా పర్యటన కొనసాగించాలని అధికారుల బృందానికి సీఎం ఆదేశించారు. అన్ని ఎంవోయూలు యథాతథంగా చేసుకోవాలని, వర్సిటీలతో భాగస్వామ్య ఒప్పందాలను ఖరారు చేసుకోవాలని అధికారులకు సూచించారు. పేజి 2లో ▶



## రాయదుర్గంలో రికార్డు ధర.. ఎకరా రూ.264 కోట్లు

హైదరాబాబాద్: నగరంలోని రాయదుర్గం లో ఎకరం భూమి రికార్డు ధర పలికింది. పాన్‌మక్తాలో సర్వే నంబర్ 83/1లోని 5.25 ఎకరాల భూమికి టీజీఐఐసీ శుక్రవారం వేలం నిర్వహించింది. ఈ వేలంలో ఎకరా రూ.264 కోట్లకు అమ్ముడుపోయింది. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని సొంతం చేసుకుంది. మొత్తం 5.25 ఎకరాలనూ ఆ సంస్థే దక్కించుకుంది. ఇదే సర్వే నంబర్‌లో మే నెలలో నిర్వహించిన వేలంలో ఎకరా రూ.237 కోట్లు పలికింది. వేలంలో కనీస ధర రూ.175 కోట్లు, డిపాజిట్ రూ.10కోట్లుగా టీజీఐఐసీ నిర్ణయించింది. బిడ్డర్లు డిపాజిట్ చెల్లించి ఆన్‌లైన్ వేలంలో పాల్గొన్నారు. ఖరీదైన భూమి కావడంతో స్థిరాస్తి సంస్థలు పోటీపడి బిడ్డింగ్ దాఖలు చేశాయి. చివరికి ఎంఎస్ఎన్ సంస్థ అధిక ధర చెల్లించి ఈ భూమిని దక్కించుకుంది.

## చెప్పాల్సింది కమిటీకి చెప్పా..

### సీఎం వచ్చాక మాట్లాడతా: కొండా సురేఖ



2 లో

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి వివేక్



2 లో

## మంత్రి కొండా సురేఖను బహిష్కరించాలి:

### 18 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల డిమాండ్

- కొండా సురేఖపై 18 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఆగ్రహం
- పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్
- సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు
- కొండా సురేఖ భాషతో పార్టీకి నష్టం అని ఆరోపణ
- కేటీఆర్--సమంత అంశాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యేలు



2లో

హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీకి చెందిన 18 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు తీవ్రంగా ఖండించారు. మంత్రి కొండా సురేఖను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

## షావుకారు జానకి మృతికి సంతాపం

### ప్రముఖ నటి ఆకస్మిక మరణం

- ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి
- నందమూరి కుటుంబంతో ప్రత్యేక అనుబంధం
- 75 ఏళ్ల సుదీర్ఘ నటనా ప్రస్థానం



**అమరావతి, ఆగష్టు 21 :** ప్రముఖ అలనాటి నటి షావుకారు జానకి (94) ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 400కు పైగా చిత్రాల్లో నటించి ఎన్నో అవార్డులు పొందిన ఆమె, భౌతికంగా దూరమైనా పాత్రల ద్వారా చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పేజి 2లో ▶

### షావుకారు జానకి మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం

**విభిన్న పాత్రలతో మెప్పించిన నటి**

పేజి 2లో

## మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు

- విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్
- పొరుగు తీరప్రాంతాలకు సమాచారం
- ఆచూకీ లభించేవరకు విరామం లేదు
- కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలి



2లో..



## అమరావతి అభివృద్ధికి రైతుల త్యాగాలే ఆధారం

- తుళ్లూరు శివాలయ పునఃప్రారంభం
- రైతులతో ప్రత్యేక అనుబంధం
- రిటర్నబుల్ ప్లాట్లలో పనులు
- త్వరలో ఎలివేటెడ్ కారిడార్

**అమరావతి, ఆగష్టు 21 :** రాజధాని నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ సమయంలో తాను రైతుల కుటుంబంలో ఒకడిగా ఉండి పనిచేశానని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. తుళ్లూరులో పురాతన శివాలయ పునఃశంకుస్థాపన మహోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రైతుల త్యాగాలు, పోరాటాల వల్లే అమరావతి తిరిగి రాజధానిగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు.

**మౌలిక వసతుల కల్పన**

అమరావతిలో రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లలో రోడ్లు, మౌలిక వసతుల పనులను వేగవంతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. పేజి 2లో ▶

## ఇంద్రకీలాద్రిపై నూతన భవనాల ప్రారంభం

- రూ.52.50 కోట్లతో నూతన వసతులు
- రెండో ఘాట్ రోడ్డుకు సన్నాహాలు
- ఏడు అంతస్తుల మల్టీలెవెల్ భవనం
- దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

2లో..



# సంపాదకీయం

## ఆహా.. నేను ఒక్కరోజు ప్రధానినైతే!

భారతదేశం 80వ స్వాతంత్ర్య సంవత్సరంలోకి ప్రవేశించిన శుభ తరుణమిది. ఈ గొప్ప దేశానికి నేను ఒకే ఒక్క రోజు ప్రధానమంత్రిగా ఉన్నా ఎర్రకోట ప్రాకారం నుంచి నేను వెలువరించే స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఎలా ఉండాలో ఊహించేందుకు సాహసించాను. ఆ ఆలోచనా ఫలితమే ఇది:

ఈ రోజు నేను కేవలం ఒక ప్రధానమంత్రిగా కాకుండా మీ ప్రధాన సేవకుడిగా ఇక్కడ నిలబడ్డాను. ప్రధాన సేవకుడు అనే మాటను మీరు వినే ఉంటారని నాకు తెలుసు. అయితే నేను చెప్పినవి చేస్తాను, వాగ్దానాలు నెరవేరుస్తాను. పదవీ బాధ్యతలు చేపట్టిన నెలరోజులలోనే నేను, నా మంత్రులు అందరూ తమ సువిశాల అధికారిక లుట్యెన్స్ బంగ్లాల నుంచి చిన్న గృహాలకు మారాలని నిర్ణయించాను. అనవసర విదేశీ యాత్రలను విరమిస్తాను. అవార్డు ప్రదానాల కార్యక్రమాలకు వెళ్లకూడదని నిశ్చయించుకున్నాను. ప్రభుత్వ హోర్డింగులు, బిల్లు బోర్డులు, వాణిజ్య ప్రకటనల్లో నా బొమ్మ ఉండకూడదని నా పార్టీకి సూచించాను, ముఖ్యమంత్రులందరికీ ఆదేశాలు జారీ చేశాను. వ్యక్తిపూజకు రోజులు చెల్లిపోయాయి. ప్రజాస్వామ్యమనేది ఏకవ్యక్తి ప్రదర్శన ఎంత మాత్రం కాదు.. ప్రధానమంత్రి పదవి తాత్కాలికమే. గణతంత్ర రాజ్యమే శాశ్వతం. ఈ శుభవేళ మరో వాగ్దానం చేస్తున్నాను. భారత ప్రభుత్వం ఏ ఒక్క నిర్దిష్ట మతంతోనూ తనను తాను గుర్తించుకోదు. నేను మతాన్ని పాటిస్తాను. అయితే ఆ మతాచరణలు నా ఇంటికీ, మనస్సాక్షికి మాత్రమే పరిమితం. ప్రధానమంత్రిగా నాకు ఒకే ఒక్క పవిత్ర గ్రంథం ఉన్నది: భారత రాజ్యాంగం. అవినీతిని తుదముట్టించేందుకు నిశ్చయించుకున్నాను.

ఈ స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ జెన్‌జీకి ఒక విషయాన్ని సూటిగా చెప్పదలుచుకున్నాను. మిమ్ములను తప్పుగా అర్థం చేసుకున్నందుకు క్షమాపణలు చెబుతున్నాను. ప్రశ్నపత్రాల లీక్‌లు, ఉద్యోగాల అలభ్యతపై మీ ఆగ్రహం, అసంతృప్తి ఎంత తీవ్రంగా ఉన్నాయో మేము తక్కువగా అంచనా వేశాము. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, సోషల్ మీడియా పోస్ట్‌లు, హ్యాష్‌ట్యాగ్‌ల ద్వారా మీకు సన్నిహితమవచ్చని భావించాము. అది తప్పు అని అర్థమయింది. యువజనులు నిరసనగా వీధుల్లోకి వచ్చినప్పుడు ఒక ప్రజాస్వామిక వ్యవస్థ మొదటి ప్రతిస్పందన వారు మౌనం వహించేలా చేయడం కాదు, లేదా వారిని 'దిమాగి నక్సల్స్'గా, దేశద్రోహులుగా చూడడం అంతకంటేకాదు, యువత సమస్యలను సానుభూతితో వినడమూ, పట్టించుకోవడమే.

స్వాతంత్ర్య శతాబ్ది(2047) నాటికి అందరికీ ఉద్యోగాలు లభించేలా చేయడమే నా లక్ష్యం. కృత్రిమ మేధ లక్షలాది ఉద్యోగాలను హరించివేస్తోంది. పని ప్రదేశం తీరుతెన్నులను ఆటోమేషన్ మార్చివేస్తోంది. అయితే ప్రతి సాంకేతిక విప్లవమూ కొత్త అవకాశాలను కూడా సృష్టిస్తుంది. ఆ నూతన అవకాశాలను అందిపుచ్చుకునేలా యువజనులను మనం సంసిద్ధపరచవలసిన అవసరమున్నది. 1991లో ఆర్థిక వ్యవస్థను సరళీకరించి అపూర్వ అభివృద్ధిని సాధించాము. 2026లో మన ఆలోచనలను సరళీకరించుకోవల్సిన సమయం ఆసన్నమయింది. నాకు సన్నిహితులుగా పరిగణన అవుతున్న ఏ వ్యాపారవేత్తకూ అనుకూలంగా నిర్ణయాలు తీసుకోనని మీకు హామీ ఇస్తున్నాను.

భారతీయ మహిళలకు నా సందేశం ఏమిటంటే బేటీ బచావో, బేటీ పడావో (ఆడపిల్లలను రక్షించండి, ఆడపిల్లలకు చదువు చెప్పండి) అనేది ఒక శక్తిమంతమైన నినాదం. అయితే ప్రభుత్వాల పాలనాదక్షతను నినాదాల ప్రాతిపదికన నిర్ణయించకూడదు. చేపట్టిన కార్యక్రమాలు సాధించిన ఫలితాల ఆధారంగానే ప్రభుత్వాల పనితీరుపై తీర్పు ఇవ్వాలి. ఇక నుంచి ప్రతి ఎన్నికలలోను 50శాతం టిక్కెట్లను మహిళలకే ఇవ్వాలని నా పార్టీ స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకున్నది. సాధికారత గురించిన ప్రసంగాలు మహిళలకు అవసరం లేదు. వారికి భద్రత, అవకాశాలు, సమాన అధికారాలు అవసరం. వీటిని తక్షణమే కల్పించడం ప్రభుత్వ బాధ్యత.

ఇక ఇప్పుడు పార్లమెంటు గురించి మాట్లాడతాను. ప్రతి బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ప్రతిపక్ష సభ్యులు అడిగే ప్రశ్నకు సమాధానాలు ఇస్తుంటాను. ప్రజాస్వామ్యం అంటే మీ ప్రత్యర్థి నోరు మూయించే కళ కాదు, వారికి సమాధానమిచ్చే కౌశలం. సరే, నా మీడియా స్నేహితులకు ఒక సంతోషకరమైన విషయం చెప్పదలిచాను. ప్రతి మూడునెలల కొకసారి విలేఖర్ల సమావేశంలో పాల్గొంటాను. ఏ విషయం మీదనైనా మీరు నన్ను ప్రశ్నించవచ్చు. అధికారానికి భయపడవద్దని మీడియాకు నేను స్పష్టంగా చెబుతున్నాను. ప్రభుత్వాన్ని ఆనందపరచడం మీ విధ్యుక్త ధర్మం కాదు. ప్రశ్నించడమే మీ విధి. అవును, నాతో సహా ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరినీ మీరు ప్రశ్నించాలి.

ఇప్పుడు మన నేర న్యాయ విచారణ వ్యవస్థ గురించి రెండు మాటలు చెప్పదలిచాను. సమాజంలోని అవినీతిపరులకు అనుకూలంగా వ్యవహరించే పోలీసు వ్యవస్థతో మనం ఆధునిక సమాజాన్ని నిర్మించుకోలేము. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న పోలీస్ సంస్కరణలను శీఘ్రగతిన అమలుపరుస్తున్నాను. తద్వారా అవినీతి రాజకీయ నాయకులు-- పోలీసుల మధ్య చట్ట విరుద్ధ, హానికర బంధాన్ని రూపుమాపుతాను. మన గౌరవనీయ న్యాయమూర్తులకు ఒక విషయాన్ని స్పష్టం చేయదలిచాను. ఈ రోజు ఒక ఇబ్బందికరమైన తీర్పు ఇచ్చినందుకు రేపు మరే ప్రభుత్వ పదవిలోనూ నియమించరనే భయం వద్దు. కలత పడవద్దు. పదవీ విరమణ తరువాత న్యాయమూర్తులను మరింత ఉన్నత పదవులలో నియమించే సంస్కృతికి స్వస్తి చెబుతున్నాను. నిర్భీతితో స్వతంత్రంగా వ్యవహరించే న్యాయవ్యవస్థ మనకు అవసరం. న్యాయాధికారులు నా ఉద్యోగులు కారు. వారు రాజ్యాంగ సంరక్షకులు. ఎన్నికల సంఘంలో కూడా సంస్కరణలు అమలుపరచాలని నిర్ణయించాను. ప్రభుత్వం, ప్రతిపక్షం, న్యాయవ్యవస్థ, స్వతంత్ర సభ్యులను భాగస్వాములను చేస్తూ ఒక నిజమైన విస్తృత ఎంపిక విధానాన్ని సృష్టిస్తాను. ఎంపిక ప్రక్రియకు సంబంధించిన ప్రతి చిన్న వివరాన్ని బహిరంగంగా వెల్లడించి, తీసుకున్న నిర్ణయాలకు ఎలా వచ్చిందీ బహిరంగంగా వెల్లడించడం కూడా ఆ ఎంపిక ప్రక్రియలో అంతర్భాగంగా ఉంటుంది. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికలు.

## చెప్పాల్సింది కమిటీకి చెప్పా..

### సీఎం వచ్చాక మాట్లాడతా: కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ షోకాజ్ నోటీసుల అంశంలో తాను చెప్పాల్సింది క్రమశిక్షణ కమిటీకి చెప్పానని మంత్రి కొండా సురేఖ (ఖశీఅఝ ూబతీవఎష్ఝ) అన్నారు. ఈ విషయంపై ఇప్పుడు మీడియాతో మాట్లాడబోనని చెప్పారు. "నేను చెప్పాల్సింది నిన్ననే క్రమశిక్షణ కమిటీకి చెప్పా. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సిన విషయాలేమీ లేవు. సీఎం రేవంత్ విదేశీ పర్యటన నుంచి వచ్చాక మాట్లాడతాను"అని కొండా సురేఖ అన్నారు.

ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మంత్రికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌కు వివరణ పంపారు. సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. ఈ విషయంలో తనను బాధ్యురాలిని చేయొద్దని అందులో కోరారు.

మరోవైపు కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# మత్స్యకారుల కోసం ముమ్మర గాలింపు

మొదటిపేజీ తరువాయి

గల్లంతైన మత్స్యకారుల ఆచూకీ కోసం భారత తీర రక్షక దళం చేపట్టిన గాలింపు చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కోస్ట్‌గార్డ్ అసిస్టెంట్ కమాండింగ్ అధికారి రంజిత్ కుమార్‌తో అధికారులు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం 5 నౌకలు, 2 డోర్నియర్ విమానాలు, ఒక హెలికాప్టర్‌తో సముద్రంలో ముమ్మరంగా గాలిస్తున్నట్లు వెల్లడించారు.

**సరిహద్దుల్లో అప్రమత్తం**

మత్స్యకారుల బోటు వివరాలను మయన్మార్, పోర్ట్‌బ్లెయిర్, బంగ్లాదేశ్ సరిహద్దు తీరప్రాంత కోస్ట్‌గార్డ్ అధికారులకు పంపినట్లు చెప్పారు. ఆయా ప్రాంతాల్లోనూ గాలింపు కోసం అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బోటు ఆచూకీ లభించనప్పటికీ సెర్చ్ ఆపరేషన్‌లో విరామం ఉండదన్నారు. ఈ నెల 24 తర్వాత బాధ్యతలు చేపట్టే అధికారి కూడా గాలింపు కొనసాగిస్తారని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ భరోసా**

మత్స్యకారులను క్షేమంగా తీసుకొచ్చేందుకు కోస్ట్‌గార్డ్, నేవీతో ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందకుండా ధైర్యంగా ఉండాలని, బోటు ఆచూకీ లభించేవరకు అన్ని మార్గాల్లో గాలింపు కొనసాగుతుందని మంత్రి భరోసా ఇచ్చారు.

## అమరావతి అభివృద్ధికి రైతుల

# త్యాగాలే ఆధారం

మొదటిపేజీ తరువాయి



ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి కీలక ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు.

త్వరలో మూడో విడత పనులు

సీడ్ యాక్సెస్ రోడ్డును నేషనల్ హైవేతో కలిపే మూడో విడత పనులు, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పనులను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన యంత్రాలు, సిబ్బందిని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

## షావుకారు జానకి మృతికి సంతాపం

మొదటిపేజీ తరువాయి

తీరని లోటు షావుకారు జానకి మృతి వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. తమ నందమూరి కుటుంబంతో ఆమెకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ తొలి చిత్రం 'షావుకారు'తోనే ఆమె వెండితెరకు పరిచయమై 'షావుకారు జానకి'గా ప్రసిద్ధి చెందారని తెలిపారు.

మరపురాని పాత్రలు

దేశంలోనే 75 ఏళ్ల సుదీర్ఘ నటనా ప్రస్థానం కలిగిన ఏకైక నటిగా ఆమె ఎన్నో మరపురాని పాత్రలతో మెప్పించారని కొనియాడారు. 'పిచ్చిపుల్లయ్య', 'రామ్ – రహీమ్', 'వేములవాడ భీమకవి' వంటి పలు చిత్రాల్లో ఆమెతో కలిసి నటించిన అనుభవాలను నెమరువేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.

## షావుకారు జానకి మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 21 :**

ప్రముఖ నటి షావుకారు జానకి కన్నుమూయడం పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న ఆమె తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో సుమారు 400 చిత్రాల్లో నటించారని పేర్కొన్నారు. కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకుల మన్ననలు పొందారని తెలిపారు. షావుకారు జానకి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై నూతన భవనాల ప్రారంభం



మొదటిపేజీ తరువాయి

**విజయవాడ, ఆగష్టు 21 :**

ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం రూ.52.50 కోట్లతో నిర్మించిన అన్నప్రసాద సదనం, మహాప్రసాద భవనాలను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఆలయ సమగ్ర అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

**మౌలిక వసతుల విస్తరణ**

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కుమ్మరిపాలెం నుంచి 700 మీటర్ల మేర రెండో ఘాట్ రోడ్డు నిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. టీటీడీ స్థలంలో 15 వేల మందికి ఉపయోగపడేలా ఏడు అంతస్తుల మల్టీలెవెల్ పార్కింగ్ భవనం, నూతన కేశఖండనశాల, 25 అడుగుల శంకరాచార్యుల విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు.

**ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు**

రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. తాగునీరు, పాలు, ప్రసాదాల పంపిణీ, పారిశుద్ధ్యం, భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు.

# 22 మంది భారతీయులు ఉన్న రెండు నౌకలు హైజాక్

మొదటిపేజీ తరువాయి

ఆగస్టు 17న సోమాలియా తీరంలో కామెరూన్ పతాకంతో వెళ్తోన్న 'లుటుఫ్' అనే కార్గో నౌక హైజాక్ అయ్యింది. తుర్కియే ఆయుధాలను తరలిస్తోన్న ఆ నౌకలో 10 మంది సిబ్బంది ఉండగా.. వారిలో ఆరుగురు భారతీయులు కాగా.. మిగిలిన వారు తుర్కియే, జార్జియా, సెర్బియాకు చెందినవారు. మొగదిషూలోని సైనిక శిక్షణా కేంద్రానికి ఆయుధాలు, కమ్యూనికేషన్, శాటిలైట్ పరికరాలను తరలిస్తుండగా.. సోమాలియా తీరంలో రెండు చిన్న పడవల నుంచి 8మంది సాయుధులు నౌకలోకి ప్రవేశించి హైజాక్ చేశారు.

ఆగస్టు 20న మరో ఘటనలో.. యెమెన్ తీరానికి సమీపంలో ఎరిట్రియా జెండాతో వెళ్తోన్న 'ఎంటి సిబు 1' అనే చమురు ఉత్పత్తుల ట్యాంకర్‌ను సముద్ర దొంగలు హైజాక్ చేశారు. ఇందులో ఉన్న 20మంది సిబ్బందిలో 16మంది భారతీయులు కాగా.. మిగిలిన వారు సిరియా, సూడాన్, ఇరాక్‌లకు చెందిన వారు. ప్రస్తుతం వారంతా పైరెట్స్ చెరలోనే ఉన్నారు. ఈ రెండు ఘటనలపై దర్యాప్తు కొనసాగుతోందని.. సముద్రపు దొంగల నుంచి నావికులను సురక్షితంగా విడిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. ఈ విషయంపై భారత విదేశీ వ్యవహారాల శాఖ ఇంకా స్పందించలేదు.

## ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ మధ్య

# 'అతి సాన్నిహిత్యం'..

మొదటిపేజీ తరువాయి

సన్నిహితంగా గడిపేందుకు ఓ ఉపాధ్యాయుడు, మహిళా టీచర్ సమయానికి ముందే తరగతులు ముగిస్తున్నారు. దీనిపై విద్యార్థులు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన మధ్యప్రదేశ్ (మీఱంస్త్రఝ్రాతీఝఅవంష్ట్ర)లోని ఛింద్వాడాలో చోటుచేసుకుంది. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. బీచ్ బహీర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు.. అదే స్కూల్‌లోని మహిళా టీచర్‌తో సన్నిహితంగా ఉంటున్నారు. ఏకాంతంగా గడిపేందుకు.. సమయం కంటే ముందుగానే తరగతులు ముగించి, విద్యార్థులను ఇళ్లకు పంపించేస్తున్నారు.

వారి తీరుతో విసిగిపోయిన విద్యార్థులు జిల్లా కలెక్టరేట్‌ను ఆశ్రయించి.. ఉపాధ్యాయులపై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గిరిజన వ్యవహారాల శాఖ సహాయ కమిషనర్ సత్యేంద్ర సింగ్‌ను కలెక్టర్ ఆదేశించారు. విచారణలో ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య సన్నిహిత సంబంధం ఉందని తేలడంతో వారిని వేర్వేరు పాఠశాలలకు బదిలీ చేశారు. సదరు ఉపాధ్యాయుల స్థానంలో కొత్త అతిథి ఉపాధ్యాయులను నియమించాలని ఆదేశించారు.

## సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతివ్వని కేంద్రం

మొదటిపేజీ తరువాయి

**లండన్ పర్యటనలో సీఎం..**

రెండ్రోజుల క్రితం దిల్లీలో సీడబ్ల్యూసీ సమావేశానికి వెళ్లిన ముఖ్యమంత్రి .. అక్కడి నుంచి నేరుగా లండన్ చేరుకున్నారు. ఇవాళ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలోని బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను ఆయన సందర్శిస్తారు. సాయంత్రం ఎమిరేట్స్ స్టేడియంలో జరిగే ఈపీఎల్ ఫుట్‌బాల్ ప్రజంటేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. 22న కేంబ్రిడ్జ్ బృందంతో సమావేశం కానున్నారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ లండన్ క్యాంపస్‌లోని సెనేట్ హౌస్‌ను, సాయంత్రం లండన్ బిజినెస్ స్కూల్‌ను సందర్శిస్తారు. ఆగస్టు 23న సీఎం లండన్ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు బయలుదేరతారు.

# మంత్రి కొండా సురేఖను బహిష్కరించాలి:

మొదటిపేజీ తరువాయి

కొండా సురేఖ భాష ఎప్పుడూ పార్టీకి నష్టం కలిగించే విధంగానే ఉందని, కేటీఆర్, సమంత అంశంలో కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు కూడా పార్టీకి తలనొప్పిగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీ సభ్యులు కానీ, అనామకులైన కొండా సుష్మిత కాంగ్రెస్ ఎమ్మెల్యేను పట్టుకొని అడ్డగోలుగా మాట్లాడుతుందని, ఇంతకంటే బజారు కల్చర్ ఎక్కడా ఉండదని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి నిర్ణయాలను వ్యతిరేకిస్తున్న వాళ్లకి పార్టీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు. కొండా సురేఖకు నోటీసులు ఇస్తే, నా బిడ్డ మాటలకు నాకు సంబంధం లేదని బుకాయిస్తుందని ఆరోపించారు. సంబంధం లేకపోతే ముఖ్యమంత్రిపై కూతురు చేసిన వ్యాఖ్యలను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. మీరు మాట్లాడుతున్న తప్పుడు భాషకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి మూల్యం చెల్లిస్తున్నారని, మీరు మాత్రం మీ పదవిని ఎంజాయ్ చేస్తూ పార్టీని ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చిన్నారెడ్డి ఎవరు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడినా కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్టానాన్ని కోరనున్నట్లు వెల్లడించారు. రాజగోపాల్ రెడ్డి ఎగిరెగిరి పడుతున్నాడు. మునుగోడు ఉప ఎన్నికల్లో నీ గతి ఏమైందో తెలుసు కదా అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విమర్శించారు. ఏ పార్టీలో అయినా సక్రమంగా గొడవలు లేకుండా ఉన్నావా కొండా సురేఖ? ఒక్క ఎమ్మెల్యేతో అయినా మంచి సంబంధాలు ఉన్నాయా ? నీ బిడ్డ మాట్లాడుతుంటే వెనుక బ్యానర్లో నీ ఫోటో ఉంటది, నీకు నీ బిడ్డ వ్యాఖ్యలకు సంబంధం లేదు అనడం ఏంటి? అంటూ విమర్శలు చేశారు. ఇంకెన్ని రోజులు నీ బ్లాక్‌మెయిల్‌తో పాలిటిక్స్ నడిపిస్తావని దుయ్యబట్టారు.

పార్టీలోనే కొన్ని గుంట నక్కలు కొండా సురేఖ వెనకాల ఉన్నాయని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రక్తం తాగింది చాలు పార్టీ నుంచి వెళ్లిపోవాలని కొండా సురేఖకు సూచించారు. పార్టీ బహిష్కరించక ముందే వెళ్లిపోతే మంచిదని హితవు పలికారు. మీడియా సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, బీర్ల ఐలయ్య , మధుసూదన్ రెడ్డి , రేవూరి ప్రకాష్ రెడ్డి , దొంతి మాధవరెడ్డి, మందుల సామెల్ , వెడ్మ బొజ్జు , వేముల వీరేశం, బియ్యని మనోహర్ రెడ్డి , కూచుకుళ్ల రాజేష్ రెడ్డి , బత్తుల లక్ష్మా రెడ్డి , బాలు నాయక్ , వీర్లపల్లి శంకర్ , కుంభం అనిల్ కుమార్ రెడ్డి , చిక్కుడు వంశీకృష్ణ ,బల్మూరి వెంకట్, బస్వరాజు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి వివేక్

హైదరాబాద్: నగరంలోని మాసబ్‌ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో మంత్రి వివేక్ ముఖాముఖి నిర్వహించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖ పరిధిలోకి తెచ్చిన నేపథ్యంలో విద్యార్థులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఒక్కో అంశంపై మంత్రి వారికి స్పష్టత ఇచ్చారు. ఫీజులు, పరీక్షలు, ఈసెట్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై వివరించారు. ఇప్పటికే చదువుతున్న విద్యార్థుల ప్రయోజనాలకు భంగం కలగదని భరోసా ఇచ్చారు. పాలిటెక్నిక్‌లలో అభివృద్ధి, ఆధునిక సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమలతో అనుసంధానం, ఉపాధి కల్పనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు.

# షావుకారు జానకిగారితో మా అనుబంధం ప్రత్యేకం -

■నందమూరి బాలకృష్ణ

జన తెలంగాణ సినిమా

మహానటి షావుకారు జానకిగారు తుదిశ్వాస విడిచారన్న వార్త తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యాను. జానకిగారితో మా నందమూరి కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉంది. నాన్నగారు హీరోగా రిలీజైన తొలి చిత్రం 'షావుకారు'తోనే ఆమె 'షావుకారు జానకి'గా సుప్రసిద్ధులయ్యారు. అలా నాన్నగారికి జానకిగారు తొలి హీరోయిన్, అలాగే ఆమె తొలి కథానాయకుడు ఆయన. నాన్నగారితో అనేక చిత్రాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు జానకిగారు. మా యన్.ఏ.టి. బ్యానర్ లో రూపొందిన తొలి చిత్రం 'పిచ్చిపుల్లయ్య'లో కీలక పాత్ర ధరించారు. 'పాండురంగ మహాత్మ్యం' నుంచీ యన్.ఏ.టి. బ్యానర్ లోగోలో శ్రీవేంకటేశ్వర స్వామి విగ్రహానికి కుడివైపున జానకిగారు కూర్చుని తెరపై కనిపించడం విశేషం. నేను 'తాతమ్మకల'లో మహానటి భానుమతి మునిమనవడిగా నటిస్తూ పరిచయమయ్యాను. ఆ తరువాత "రామ్ - రహీమ్, వేములవాడ భీమకవి" చిత్రాల్లో షావుకారు జానకిగారితో నటించే అదృష్టం నాకు దక్కింది. మన దేశంలో 75 ఏళ్ళ సుదీర్ఘ నటనాప్రస్థానం చూసిన ఆర్టిస్ట్ షావుకారు జానకిగారు ఒక్కరే అనుకుంటాను. అంతటి సుదీర్ఘ నటనాజీవితంలో ఎన్నెన్నో మరపురాని పాత్రల్లో జనాన్ని మెప్పించారు జానకిగారు. ఆ మహానటి మరణం నాకు వ్యక్తిగతంగా తీరనిలోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

# ఎల్‌నినో సవాళ్లను సమష్టిగా ఎదుర్కొందాం

**- ఎల్‌నినో సవాళ్లను విపత్తుగా కాకుండా అవకాశంగా మార్చుకోవాలి**

హైదరాబాద్ ఆగస్టు 21 జన తెలంగాణ

- అక్టోబర్, నవంబర్ నెలలు అత్యంత కీలకం.. పంట చేతికొచ్చే సమయంలో నీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి
- భూగర్భ జలాలను అంచనా వేసి, ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించాలి
- ఎల్‌నినో కాదు.. ఎల్‌నినో తాత వచ్చినా తెలంగాణ రైతులను నిలబెట్టగలిగే శక్తి రాష్ట్రానికి ఉంది
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతుల కష్టాలను తీర్చాలి.. అధికారులు నిబద్ధతతో పనిచేయాలి
- రైతులకు మంచి చేయాలన్న చిత్తశుద్ధితో అధికారులు పనిచేస్తే ప్రజలు తప్పకుండా ఆదరిస్తారు
- ప్రయత్నం చేస్తే సాధించలేనిదంటూ ఏదీ లేదు.. అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

-తెలంగాణను ఎల్‌నినో ప్రభావం నుంచి కాపాడేందుకు ముందుగానే ప్రణాళికతో ప్రభుత్వం పనిచేస్తోందిఎల్‌నినో ప్రభావంతో రానున్న సవాళ్లను ముందుగానే గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సన్నద్ధం చేయాలని పలువురు మంత్రులు అధికారులకు సూచించారు. ఎల్‌నినో సాధారణ పరిస్థితి కాదని, ముఖ్యంగా అక్టోబర్, నవంబర్ నెలల్లో పంటలు చేతికొచ్చే సమయంలో నీటి లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్‌లోని ంఎల్‌నినోను ఎదుర్కొనేందుకు , సమీకృత వ్యవసాయ కుంటల పాత్రపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి సీతక్క, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి, సీఎస్ సంజయ్ జాజు, వ్యవసాయం, పశు సంవర్ధక, పంచాయతీరాజ్ శాఖల సెక్రటరీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాకా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సమావేశం ఏర్పటు చేయడం హర్షనీయమని అన్నారు. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగే స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదని, ప్రధాన జలాశయాల్లోకి కూడా ఆశించిన స్థాయిలో నీరు చేరలేదని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో అందుబాటులో ఉండే భూగర్భ జలాలపై రోజువారీగా అంచనాలు రూపొందించి, వాటిని జాగ్రత్తగా వినియోగించేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆటో స్టార్టర్లతో రేయింబవళ్లు మోటార్లు నడిపి భూగర్భ జలాలను వృథా చేయకుండా, పంటకు అవసరమైన మేరకే నీటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.వర్షపు నీటిని గరిష్ఠంగా నిల్వ చేసుకునేలా రాష్ట్రంలోని 44 వేల చెరువులను సంరక్షించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. చెరువుల్లోకి వర్షపు నీటిని మళ్లించేలా చర్యలు చేపట్టి, వాటిలో నీటిని నిల్వ చేస్తే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లు పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. వాగులు, నదుల్లో అవసరమైన ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, రాక్‌ఫిల్ డ్యామ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా నీటిని భూగర్భంలోకి ఇంకేలా చేసి భూగర్భ జలాల నిల్వ సామర్థ్యాన్ని పెంచవచ్చన్నారు.ఎల్‌నినో వంటి ప్రకృతి వైపరీత్యాలను సవాలుగా కాకుండా అవకాశంగా మలచుకోవాలని మంత్రి అన్నారు. కొత్త సాంకేతికత కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని, గతంలో మన తాతలు, తండ్రులు అనుసరించిన నీటి సంరక్షణ పద్ధతులను తిరిగి ఆచరణలోకి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య, అటవీ, పంచాయతీరాజ్, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి విపత్కర పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కోవచ్చన్నారు.జిల్లా స్థాయిలో అధికారులు ప్రతిరోజూ సమన్వయ సమావేశాలు నిర్వహించి తమ జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో మండల అధికారులు, జిల్లా స్థాయిలో జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రైతులు, ప్రజలకు అధికారులు నమ్మకమైన మార్గదర్శకత్వం అందించాలని కోరారు. నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారుల మాటను రైతులు, ప్రజలు విశ్వసిస్తారని, అధికారులు ప్రజలతో మానవీయ కోణంలో వ్యవహరించాలని అన్నారు.రైతులను ఒకే పంటపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటకు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ ధరల్లో హెచ్చుతగ్గులు వచ్చినా రైతుకు నష్టం రాకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఉద్యాన పంటలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఆయిల్‌పామ్ సాగును విస్తరించాలని సూచించారు. ఆయిల్‌పామ్‌తో పాటు కోకో, వక్క, మిరియాలు వంటి అంతర పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు కల్పించవచ్చన్నారు.తెలంగాణను దేశంలోనే ఆయిల్‌పామ్ సాగులో అగ్రగామి రాష్ట్రంగా నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. అన్ని జిల్లాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, రైతులకు లాభదాయకమైన వ్యవసాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉద్యాన రంగాన్ని కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి తెలంగాణను పొరుగు రాష్ట్రాలకు దీటుగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుగానే కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కోవడం, పంటల వైవిధ్యాన్ని పెంచడం తదితర అంశాలపై నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని చెప్పారు. గత ఆరు నెలలుగా వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులు రైతాంగ సమస్యలపై నిరంతరం చర్చిస్తూ ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నారని పేర్కొన్నారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో పశువులు, అటవీ జంతువులకు కూడా నీటి లభ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో కరువు పరిస్థితుల్లో గ్రామాల వెలుపల పశువుల కోసం నీటి తొట్లు ఏర్పాటు చేసినట్లుగానే, అవసరమైతే అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులకు కూడా నీటి సదుపాయం కల్పించాలని అన్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడుతూ అన్ని జీవులు సమానంగా జీవించే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు."ఎల్‌నినో కాదు.. ఎల్‌నినో తాత వచ్చినా తెలంగాణ రైతులను నిలబెట్టగలిగే శక్తి రాష్ట్రానికి ఉండాలి" అనే లక్ష్యంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు కలిసి పనిచేయాలని మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. "ప్రతి గ్రామానికి నీటి బడ్జెట్ -- ప్రతి రైతుకు నీటి భద్రత -- ప్రతి ఎకరానికి వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం" అనే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు.

**మంత్రి వాకిటి శ్రీహరి కామెంట్స్...**

గతంలో కూడా దేశంలో ఎల్ నినో ప్రభావాలు వచ్చాయి. 1951 నుంచి నేటి వరకు 12సార్లు ఎల్ నినోను భారత దేశం ఎదుర్కొంది.కరువును ఎలా ఎదుర్కోవాలనే అవగాహన రైతులకు ఉంటుంది కానీ ఆ అవగాహనను ఆచరించేలా చేసే బాధ్యత మనది.పంటల మార్పిడి ద్వారా వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకురావచ్చనే విషయంలో రైతులకు సలహాలు ఇవ్వాలి.ఆస్ట్రేలియా వంటి దేశాలు ముందస్తు కార్యాచరణ ద్వారా ఎల్ నినోను సమర్థవంతంగా అధిగమించింది.కరవు పరిస్థితుల్లో పశువుల పెంపకం, సంరక్షణ వంటి వాటిపై అన్నదాతలకు అవగాహన కల్పించాలి.

# తెలంగాణ స్థానిక విద్యార్థులకే ఎంబీబీఎస్ సీట్లివ్వాలి

**■నాలుగేళ్ల స్థానికత నిబంధనతో ఇతర రాష్ట్రాల వాళ్లకే లబ్ధి**

**■జీవో 150ను రద్దు చేయాలి**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

హైదరాబాద్ : ఆగస్టు 21 జన తెలంగాణ

తెలంగాణ స్థానిక విద్యార్థులకే ఎంబీబీఎస్ సీట్లు కేటాయించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో నీట్ ర్యాంకులు సాధించిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు కవితతో భేటీ అయ్యారు. ప్రభుత్వం 2014లో తీసుకువచ్చిన 150 జీవో కారణంగా ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ఎక్కువ సీట్లు వస్తున్నాయని.. ఫలితంగా తెలంగాణ ప్రాంత బిడ్డలకు అన్యాయం జరుగుతోందని వివరించారు. కవిత స్పందిస్తూ, వారం రోజుల్లో ఎంబీబీఎస్ సీట్లు అలకేట్ చేసే అవకాశ ఉండటంతో ప్రభుత్వం తెలంగాణ స్థానిక విద్యార్థులకు అన్యాయం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే విద్య సంవత్సరం నాటికి తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేసే జీవో నం.150ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తెచ్చిన అనాలోచిత జీవోతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. రెండేళ్లుగా విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు నాలుగేళ్లు తెలంగాణలో చదివితే స్థానికత వర్తించేలా జీవో నం.150 తేవడంతో ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి చదువుతోన్న విద్యార్థులకే ఎక్కువ ఎంబీబీఎస్ సీట్లు దక్కుతున్నాయని తెలిపారు. ఏటా సుమారు 1,500ల నుంచి 2 వేల సీట్లు ఇతర రాష్ట్రాల విద్యార్థులకే దక్కుతున్నాయని, ఆమేరకు తెలంగాణ విద్యార్థులకు నష్టం జరుగుతోందన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు ఏడేళ్లు ఏ రాష్ట్రంలో జరిగితే అక్కడ స్థానికత వర్తించేలా పాత జీవోను పునరుద్ధరించాలని సూచించారు. నీట్ కారణంగా ఇప్పటికే 15 శాతం సీట్లు కోల్పోతున్నామని, ఏ రాష్ట్రంలో మెడికల్ సీట్ల భర్తీకి ఆ రాష్ట్రమే ఎంట్రన్స్ నిర్వహిస్తే సీట్లు కోల్పోవాల్సిన ఆస్కారమే ఉండదన్నారు.




విద్యార్థుల భవిష్యత్ ముడిపడి ఉన్న ఈ అంశం అత్యంత సెన్సిటివ్ అని.. ప్రభుత్వం వారం రోజుల్లో ఒక నిర్ణయం తీసుకోకుంటే తెలంగాణ విద్యార్థులకు మళ్లీ అన్యాయం జరుగుతుందనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఈమేరకు చర్యలు చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

**రాహుల్ జీ.. తెలంగాణలో విద్యార్థులపై పోలీసుల అఘాయిత్యాలపై మౌనమెందుకు?**

**'ఎక్స్' (ట్విట్టర్)లో ప్రశ్నించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

ఢిల్లీలో విద్యార్థులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించిన ఘటనపై ఆఘమేఘాల మీద స్పందించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తే కనిపించటం లేదా అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఢిల్లీలో ఒక న్యాయం, తెలంగాణలో ఒక న్యాయమా అని ఆమె రాహుల్ గాంధీని నిలదీస్తూ శుక్రవారం ఎక్స్ లో ట్వీట్ చేశారు. "రాహుల్ గాంధీ గారు ఢిల్లీలో విద్యార్థులపై పోలీసులు వ్యవహరించిన తీరుపై మీరు విద్యార్థులతో కలిసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన తీరును స్వాగతిస్తున్నాం. పోలీసుల వ్యవహారశైలిని కూర్రత్వమంటూ మీరు చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తున్నాం. కానీ అంతకన్నా క్రూరంగా తెలంగాణలో విద్యార్థులపై పోలీసులు వ్యవహరించిన అంశంలో మీ గొంతు ఎందుకు మూగబోయింది? మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నరాష్ట్రంలో విద్యార్థులపై ఇంతటి అరాచకాలు జరుగుతుంటే మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? మీ నుంచి ఇలాంటి ద్వంద్వ వైఖరి బాధకలిగిస్తోంది." అంటూ కవిత ట్వీట్ లో పేర్కొన్నారు. ఢిల్లీలో పోలీసుల క్రూరత్వంపై విద్యార్థులతో కలిసి కంప్లైంట్ చేసిన రాహుల్ గాంధీ ఆ అంశాన్ని ఎక్స్ లో ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ ను ట్యాగ్ చేస్తూ రాహుల్ గాంధీని కవిత నిలదీశారు. జీవో 97 కి వ్యతిరేకంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఈ నెల 19 న పాలిటెక్నిక్ విద్యార్థులు శాంతియుతంగా నిరసన చేపట్టిన అంశాన్ని ప్రస్తావించారు. విద్యార్థులు తమ హక్కుల కోసం ధర్నా చేస్తే స్థానిక సీఐ అత్యంత అనాగరికంగా ఇద్దరు విద్యార్థుల గొంతు పట్టుకొని, వారిని ఊపిరాడకుండా చేస్తూ వెనక్కి నెట్టిన అంశంపై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని కవిత ప్రశ్నించారు. మీ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో విద్యార్థులపై జరుగుతున్న అరాచకాలు కనిపించటం లేదా అని రాహుల్ గాంధీని కవిత క్వశ్చన్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలంగాణలో విద్యార్థులను నేరస్తుల్లా చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై రాహుల్ గాంధీ స్పందించాలని కవిత డిమాండ్ చేశారు. లేదంటే సరైన సమయంలో తెలంగాణ విద్యార్థులు, ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టటం ఖాయమని కవిత అన్నారు.

## కర్ర రాజశేఖర్ కు వెలిచాల రాజేందర్‌రావు పరామర్శ



కరీంనగర్: అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ మాతృమూర్తి కర్ర లక్ష్మీబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు శుక్రవారం సాయంత్రం శనిగరంలోని వారి నివాసానికి వెళ్లి రాజశేఖర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, అనంతుల రమేశ్ తదితరులు పాల్గొని లక్ష్మీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు.

## 30.5 గ్రాముల బ్రౌన్ షుగర్ పట్టివేత..

హైదరాబాద్ ఆగస్టు 21 జన తెలంగాణ



మాతంగి రోడ్డులో పటాన్చెరు ఏరియాలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు ఉండండి నిర్వహిస్తుండగా జెస్సీ మొద్దీన్(28) అనే వ్యక్తి వద్ద ఈ బ్రౌన్ షుగర్ పట్టుబడినట్లు శంషాబాద్ ఈ ఎస్ రాధాకృష్ణ రెడ్డి తెలిపారు. నిందితుడు వెస్ట్ బెంగాల్ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇతను కూలీ కోసం వచ్చి ఇక్కడ బ్రౌన్ షుగర్ అమ్మకాలు జరుపుతున్నట్లు గుర్తించారు. నిందితుడుపై కేసు నమోదు చేసి పటాన్చెరువు ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.

## ఫ్యూచర్ సిటీలో బెల్లం పట్టివేత...

హైదరాబాద్ ఆగస్టు 21 జన తెలంగాణ



ఇబ్రహీంపట్నం ఫ్యూచర్ సిటీలో ఆటో వెల్త్ ఆటోలో వెళుతున్నటువంటి బెల్లాన్ని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు.ఆగపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆటోను నిలిపి ఆటోలో ఉన్నటువంటి 160 కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఫ్యూచర్ సిటీ ఈఎస్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కేసులో ఉదావత్ నవీన్ అనే వ్యక్తిని ఆటోను అరెస్ట్ చేసి ఇబ్రహీంపట్నం ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

## పవర్ ఎగ్జిబిషన్--2026 ఏర్పాట్లను పరిశీలించిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్

హైదరాబాద్, ఆగస్టు 21, జన తెలంగాణ



రేపటి నుండి నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా నిర్వహించనున్న పవర్ ఎగ్జిబిషన్--2026 ఏర్పాట్లను టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ు మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐఏఎస్ మరియు ప్రాజెక్ట్స్ ు ఐటీ డైరెక్టర్ శ్రీ వి. శివాజీ శుక్రవారం రోజు సాయంత్రం పరిశీలించారు.ఎగ్జిబిషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న వివిధ విద్యుత్ రంగ ప్రదర్శన స్టాళ్లు, సందర్శకుల కోసం కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు, భద్రతా చర్యలు, పార్కింగ్ సదుపాయాలు, ప్రవేశ ద్వారాలు, వేదిక నిర్మాణం, డిజిటల్ డిస్‌ప్లేలు, అవగాహన కేంద్రాలు తదితర అంశాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు.

## 13 నెలలు పాప మృతి

హైదరాబాద్ ఆగస్టు 21 జన తెలంగాణ

తేదీ.21/08/2026 శుక్రవారం రోజు ఉదయం కాకినాడ వాసి అయినా ముమ్మిడి సత్తిబాబు అతని భార్య, పిల్లలు బెగంపేట్ నుండి కాకినాడ పోవడానికి ట్రైన్ నెంబర్ 17205 సాయి నగర్ శిరిడి - కాకినాడ ఎక్స్‌ప్రెస్ కోచ్ నెంబర్ వీ2, సీట్ నెంబర్ 52,55 రిజర్వేషన్ చేపించుకొని ఉదయం బేగంపేట్ లో 8:40 నిమిషములకు ట్రైన్ ఎక్కినరు, ట్రైన్ 8:54 నిముషాలకు సికింద్రాబాద్ చేరుకొనే సమయానికి వారి కూతురు ముమ్మిడి అనుశ్రీ వయసు:13 నెలలు కదలక పోవడం తో, వెంటనే సికింద్రాబాదులో ట్రైన్ దిగి 10 వ నెంబర్ లో గల హెల్త్ సెంటర్ కి వెళ్లగా, అక్కడ వాళ్ళు అపోలో కి వెళ్ళమని సూచించారు, అపోలో హాస్పిటల్ లో డాక్టర్ చెక్ అప్ చేసి అప్పటికే పాప మరణించినది అని నిర్ధారించినారు, విషయం తెలుసుకున్న ూ× మాధవ్, సంఘటన స్థలము కి చేరుకొని తరువాత గాంధీ హాస్పిటల్ కి తరలించి జూశీర్‌ఎశీతీవతీఅ జరిపించి మృతురాలిని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగినది

మృతురాలి వివరాలు :
ముమ్మిడి అనుశ్రీ
D/o: సత్తిబాబు
:13 నెలలు
ఝుర్వ: యాదవ్
అడ్రస్ :H. No:6-125,kotta colony,karapa mandal,East godavari district

# సిరులొలికే చల్లని తల్లి వరలక్ష్మి



**సనాతన హిందూ సంప్రదాయం శ్రావణమాసాన్ని ధార్మిక మాసంగా అభివర్ణించింది. ప్రత్యేకించి మహిళా ప్రాధాన్యత కలిగిన మాసం ఇది. వర అంటే శ్రేష్ఠమైనదని అర్థం.. సమస్త అభీష్ట వరాల్ని ప్రసాదించే దివ్య తత్వాన్ని కూడా ఈ శబ్దం సూచిస్తుంది. పెళ్లయిన మహిళలు కుటుంబ శ్రేయస్సు, భర్త దీర్ఘాయుష్షును కాంక్షిస్తూ, అవివాహితలు అనుకూలుడైన వరుడు రావాలని కోరుకుంటూ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు.**

శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ఆనవాయితీ. ఆ వారం కుదరని పక్షంలో ఈ మాసంలో ఏ శుక్రవారమైనా ఆచరించవచ్చు. సృష్టికి మూల కారణమైన ప్రాణశక్తికి అధిదేవతగా ఉంటూ.. ఆరోగ్యాన్ని, ఆత్మశాంతిని చేకూర్చే తల్లి ఆదిలక్ష్మి. ధాన్యలక్ష్మి పాడిపంటల్ని; ధైర్యలక్ష్మి మనోబలాన్ని; గజలక్ష్మి గృహ, కనక, వస్తు, వాహనాదులను; సంతానలక్ష్మి సత్సంతానాన్ని; విజయలక్ష్మి విజయాల్ని; విద్యాలక్ష్మి విజ్ఞాన, వివేక, నైపుణ్యాలను ప్రసాదిస్తారు. ధర్మబద్ధంగా సంపాదించిన సత్సంపదల్ని స్థిరంగా నిలిపే తల్లి ధనలక్ష్మి. ఈ అష్టలక్ష్ముల సమగ్ర, సమాహార స్వరూపమే వరలక్ష్మి. లక్ష్మీదేవి రూపం, గుణం, లీలలు, మహిమలు, తత్వాన్ని విశదపరిచే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించటం పరమ పుణ్యప్రదం. ఈ వ్రతాచరణతో అష్టలక్ష్ముల అనుగ్రహాన్ని ఒకేసారి పొందవచ్చని పురాణాలు పేర్కొన్నాయి.

**చారుమతి వృత్తాంతం**

పూర్వం విదర్భరాజ్యంలోని కుండినపురంలో చారుమతి అనే గృహిణి ఉండేది. నియమనిష్ఠలతో జీవనం సాగించే చారుమతి అత్తమామల్ని తల్లిదండ్రుల్లా భావించి, సేవ చేసేది. భర్తకు అనుకూలవతిగా ఉంటూ అన్నివిధాలా తోడ్పాటునందించేది. ఆమె ధార్మిక నిష్ఠకు ప్రసన్నురాలైన శ్రీమహాలక్ష్మి స్వప్నంలో కనిపించి– శ్రావణ పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం రోజున తనను ఆరాధించమని చెప్పింది. చారుమతి ఆ దివ్య సందేశాన్ని తోటి స్త్రీలతో పంచుకొని.. శాస్త్రోక్తంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించింది. వ్రతంలో పాల్గొన్న స్త్రీలకు వాయనాలు పంచింది. వ్రతం ముగిసిన వెంటనే చారుమతి ఇల్లు మాత్రమే గాక.. వ్రతంలో పాల్గొన్న అందరి గృహాలూ ధనధాన్యాలతో, వారి శరీరాలు స్వర్ణాభరణాలతో నిండి పోయాయి. వరలక్ష్మి వ్రత మాహాత్మ్యాన్ని తెలియజేసే ఈ చారుమతి కథను సాక్షాత్తు పరమశివుడు పార్వతీదేవికి చెప్పినట్లు స్కాంద పురాణంలో కనిపిస్తుంది.

**శాప విమోచనం..!**

శివగణాల్లో ఒకడైన చిత్రానేమి పరమశివుడి పరిచారకుడు. ఒకరోజు పార్వతీ పరమేశ్వరులు వినోదం కోసం పాచికలు ఆడుతున్నారు. గెలుపోటముల న్యాయ నిర్ణేతగా చిత్రానేమిని నియమించారు. పరమేశ్వరుడి పట్ల ఉన్న భక్తితో ఆ స్వామే విజయం పొందినట్లు ప్రకటించాడతడు. అతని పక్షపాత బుద్ధికి ఆగ్రహించిన పార్వతిదేవి.. కుష్టురోగిగా మారతాడని శపించింది. చిత్రానేమి తన తప్పు తెలుసుకొని, పశ్చాత్తాపంతో క్షమించమని ప్రార్థించాడు. కరుణాంతరంగి అయిన ఆ దేవి అతణ్ణి క్షమించింది. భూలోకంలో ముత్తయిదవులు శ్రావణ శుక్రవారం నాడు ఆచరించే వరలక్ష్మీ వ్రతాన్ని దర్శించి, ఆ ప్రసాదాన్ని స్వీకరిస్తే.. శాపవిమోచనం కలుగుతుందని అనుగ్రహించింది. చిత్రానేమి అలాగే చేసి శాప విమోచనం పొందాడని స్కాంద పురాణం తెలియజేసింది.

**శ్రావణమాస వైశిష్ట్యం**

అత్యంత విశిష్టత కలిగిన మాసం శ్రావణం. లక్ష్మీదేవి జననం, వివాహం రెండూ ఈ మాసంలోనే జరిగాయి. ఇది లక్ష్మీదేవికి మాత్రమే కాదు.. విష్ణుభగవానునికి కూడా ప్రియమైన మాసం. శ్రావణానికి 'విష్ణుప్రియ మాసం' అనే మరో పేరు కూడా ఉంది. పౌర్ణమి నాడు శ్రవణా నక్షత్రం రావడం వల్ల ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు. విష్ణుమూర్తి అవతారాలైన శ్రీకృష్ణుడు, వామనుడు ఇద్దరూ కూడా శ్రవణా నక్షత్రంలోనే జన్మించారు. శ్రవణం పదానికి వినడం అని అర్థం. భక్తుల మొరల్ని అమ్మ విని, స్వామివారికి పరిపూర్ణంగా విన్నవిస్తుంది కాబట్టి.. ఇది శ్రావణం. 'శ్రావణే మాసి గోవిందం సర్వదా పూజయేత్ నరః' అన్నారు. శ్రావణమాసంలో లక్ష్మీ సహితుడైన విష్ణువును పూజించడం అధిక ఫలదాయకం అన్నమాట.



వరలక్ష్మీ వ్రతం కేవలం తిథి ఆధారంగా కాకుండా లగ్న నక్షత్రాల సమన్వయంతో నిర్ణయమవుతుంది. జ్యోతిష శాస్త్రం ప్రకారం– శుక్రగ్రహం.. ఐశ్వర్యం, భోగభాగ్యాలు, కళలు, సౌందర్యానికి అధిపతి. లక్ష్మీనారాయణులకు ప్రీతికరమైన శ్రావణమాసంలో, శుక్రుడు అధిపతిగా ఉండే శుక్రవారం నాడు వ్రతాన్ని ఆచరించడం వల్ల పరిపూర్ణ ఫలితం దక్కుతుందని విశ్వసిస్తారు. వరలక్ష్మీ వ్రతాచరణ దక్షిణ భారతదేశమంతటా పాటిస్తారు. అయితే ప్రాంతీయతను బట్టి ఆచార వ్యవహారాల్లో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో వరలక్ష్మీ వ్రతం పేరుతో, తమిళనాడులో 'వరలక్ష్మి నోంబు', కర్ణాటకలో 'వరమహాలక్ష్మి హబ్బ' పేరుతో ప్రసిద్ధం. లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించి, ప్రత్యేకమైన నైవేద్యాలు సమర్పిస్తారు. ఇరుగుపొరుగు ముత్తయిదువులకు వాయనాలు అందిస్తారు. వరలక్ష్మీ వ్రతం కేవలం ధార్మిక ఆచారమే కాదు.. వివాహ వ్యవస్థలో స్త్రీల గౌరవం, కుటుంబ సౌభాగ్యం, సామాజిక సామరస్యాలకు దర్పణం పడుతుంది. ఆదిశంకరాచార్యులు.. అమ్మవారిని ప్రార్థిస్తూ... కమలాసన పాణినా లలాటే లిఖితామక్షర పంక్తి మస్య జంతోః
పరిమార్జయ మాతరంఘ్రిణా తే ధనిక ద్వార నివాస దుఃఖ దోగ్ధ్రీమ్
ధనికుల ద్వారాల దగ్గర పడిగాపులు కాయమని, పేదల నుదుటిమీద బ్రహ్మ రాసిన రాతను కాలితో తుడిపివేయమని శంకరాచార్యులు అమ్మవారిని ప్రార్థించారు. అంటే బ్రహ్మ చేతితో రాసిన రాతను కాలితో మార్చగలిగిన సామర్థ్యం.. ఆ అమ్మకు ఉందని భావం. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆ తల్లి ఆశీస్సులు అందరికీ లభించాలని ఆశిద్దాం.

# గౌతమీ నది ఎలా ఉద్భవించింది?

పురాణాల్లో ఓ కథ ఉంది.. ఒకసారి భయంకరమైన క్షామం వచ్చింది. ఎక్కడా చుక్క నీరు లభించడం లేదు. అటువంటి సమయంలో గౌతమ మహర్షి ఆశ్రమ ప్రాంతంలో రోజూ పిడికెడు ధాన్యాన్ని ఉదయాన్నే చల్లి, తపస్సుకు కూర్చుంటే.. మధ్యాహ్న భోజన సమయానికి ఆ విత్తనాలు ఫలించి, ఆశ్రమవాసులకు సరిపడా ధాన్యం సమకూరేది.

ఈ సంగతి తెలిసిన రుషులు– 'ఆ మహర్షికి ఇబ్బంది కలిగిస్తే.. ఆయన శివ భక్తుడు కాబట్టి, గంగను శివుని జటాజూటం నుంచి భూమి మీదకు తీసుకొస్తాడ'ని ఆలోచించారు. దాని ప్రకారం.. ఒక మాయా గోవును సృష్టించి గౌతముడు వేసిన పంట మీదకు ఉసిగొలిపారు. అది గమనించి.. చేతిలోని దర్భను దానిమీదకు విసరగా.. ఆ గోవు మరణించింది. అప్పుడు రుషులు– 'గోహత్య ఎంత ఘోరమో తెలుసు కదా! దాన్నుంచి బయటపడాలంటే.. పరమశివుని శిరస్సు నుంచి గంగను భూమి మీదకు రప్పించు. అప్పుడే ఈ మహా పాపానికి ప్రక్షాళన' అన్నారు గౌతమునితో. అప్పుడాయన తపస్సు చేసి, శివుణ్ణి మెప్పించాడు. అలా గంగ భూమిని పునీతం చేసింది. అదే గౌతమీనది. గౌతముడు ఎంత శక్తిమంతుడో, ఆయన గంగను భూమి మీదికి ఎలా తీసుకొచ్చాడో తెలియజేస్తుందీ కథ.



# జీవవైవిధ్యం.. జీవన మార్గదర్శకం

మన సంప్రదాయంలో పూజలు, వ్రతాలు.. పుణ్య సముపార్జన కోసం మాత్రమే కాదు, వాటి వెనుక ఎన్నో ఆసక్తికర, శాస్త్రబద్ధ అంశాలు ఉంటాయి. శ్రావణమాసంలో వచ్చే నాగ చతుర్థి, గరుడ పంచమి పర్వదినాలు జీవవైవిధ్యాన్ని చాటుతూ మానవ జీవన మార్గదర్శనం చేస్తాయి.

పవిత్రతకు, భక్తికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీక శ్రావణ మాసం. ఇది నోములు, వ్రతాలు, పూజలకు పెట్టింది పేరు. వర్షాలు, పచ్చటి పంటపొలాలతో కళకళలాడుతుందీ మాసం. నాగ పంచమికి ముందు వచ్చే శ్రావణ శుక్ల చతుర్థిని కొన్ని ప్రాంతాల్లో నాగ చతుర్థిగా పిలుస్తారు. ఈ పర్వదినాలు ప్రకృతితో మనకున్న అవినాభావ సంబంధాన్ని అద్భుతంగా చాటుతాయి. వీటి వెనుక సర్ప రక్షణ లక్ష్యంగా కనిపిస్తుంది.

**భక్తికి, ప్రకృతి రక్షణకు ప్రతీక**

పాములను దైవ స్వరూపంగా భావించి పూజించడం మన సంప్రదాయంలోని ప్రత్యేకత. దీని వెనుక జీవకోటి సమతుల్యతను కాపాడటం అనే విషయం ఉంది. ప్రకృతి పరిరక్షణలో పాములు కీలక పాత్ర పోషిస్తాయి. పంటలను నాశనం చేసే ఎలుకలను నియంత్రించడంలో ఇవి రైతన్నకు సహజ నేస్తాలుగా పనిచేస్తాయి. శ్రావణ శుక్ల చతుర్థి రోజున మహిళలు ప్రత్యేక పూజలు చేసి.. కుటుంబ రక్షణను, సంతాన సౌభాగ్యాలను కోరుకుంటారు.

**నాగుల చవితి.. నాగ చతుర్థి..**

కార్తిక మాసంలో వచ్చే నాగుల చవితి పర్వదినాన మహిళలు పుట్టలో పాలు పోసి.. చలిమిడి, వడపప్పు, బెల్లం, నువ్వులతో చేసిన చిమ్మిరిని నైవేద్యంగా సమర్పిస్తారు. పిల్లల ఆయురారోగ్యాల కోసం తల్లులు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. సుబ్రహ్మణ్య స్వామి (నాగేంద్రుడు) రూపంలో నాగదేవతను పూజిస్తారు. పంటలను నాశనం చేసే ఎలుకలను పాములు అంతమొందిస్తాయి. ఆ పాముల పట్ల కృతజ్ఞత చూపే పండుగ నాగుల చవితి. దీనికీ శ్రావణంలో వచ్చే నాగ చతుర్థికీ మధ్య.. తిథులు, ప్రాంతీయ ఆచారాలు, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో చిన్నపాటి తేడా కనిపిస్తుంటుంది. నాగ చతుర్థి నాడు మహిళలు పుట్టలో పాలు పోస్తారు. నాగ దేవతల విగ్రహాలకు క్షీరాభిషేకం చేస్తారు. అష్టనాగులను, శివుణ్ణి పూజిస్తారు. రోజంతా ఉపవాసం ఉంటారు. కాలసర్ప, రాహు–కేతు దోషాలు ఉన్నవారు.. ఈ రోజున శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తారు. తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు, ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో నాగ చతుర్థి చేసుకుంటారు. వర్షాకాలం ఆరంభంలో పాములు పుట్టల నుంచి బయటకు వస్తాయి. వాటిని రక్షించి, పర్యావరణ సమతుల్యత కాపాడాలన్నదే సూచన.

**నాగ పంచమి**

నాగ చతుర్థి మరుసటి రోజు వచ్చే నాగ పంచమి అత్యంత విశిష్టమైనది. నగ అంటే పర్వతం, నాగ అంటే సర్పం. మన సంస్కృతిలో రెండింటినీ దేవతా స్వరూపాలుగా పూజిస్తారు. నాగపామును పరమశివుని అలంకారంగా, సుబ్రహ్మణ్యస్వామి స్వరూపంగా, శ్రీమహావిష్ణువుకు పాన్పుగా.. పవిత్రభావంతో ప్రత్యేకంగా పూజిస్తారు. పురాణాల ప్రకారం.. ఆదిశేషుడు భూభారాన్ని మోయటం, వాసుకి పరమశివుడి మెడలో హారం కావటం– ఇలా ఎనిమిది నాగులకు ఎనిమిది ప్రత్యేకతలున్నాయి. ఆ నాగులు తపస్సు చేసి ఈ ప్రత్యేకతలను సంతరించుకోవడమే గాక.. అవి సర్పయాగంలో నశించకూడదని బ్రహ్మాది దేవతల నుంచి వరం పొందాయి. నాగజాతి రక్షణకు త్యాగం చేసిన నాగులను నాగ పంచమి నాడు తలచుకుని కృతజ్ఞతాపూర్వకంగా పూజిస్తారు. తన జాతి కష్టాల్లో ఉన్నప్పుడు జాతి రక్షణకు ముందుకొచ్చి త్యాగం చేసేవారికి ఈ అష్ట నాగులు ప్రతీకలు, స్ఫూర్తిదాతలు. అనంతుడు (ఆదిశేషుడు), వాసుకి, తక్షకుడు, కర్కోటకుడు, పద్ముడు, మహాపద్ముడు, శంఖపాలుడు, గులికుడు (కాంబోధుడు) అనే ఈ అష్ట నాగులను పూజించడం వల్ల సర్ప దోషాలు తొలగుతాయని పురాణాలు పేర్కొన్నాయి.

**గరుడ పంచమి**

శ్రావణ పంచమి నాడే వచ్చే మరో పర్వదినం గరుడ పంచమి. శ్రీమహావిష్ణువుకు దివ్య వాహనం గరుడుడు. అంతటి పవిత్ర స్థానం ఆయనది. వేదస్వరూపుడైన గరుత్మంతుణ్ణి ఈ రోజు ఆరాధిస్తారు. తల్లి వినతను దాస్యం నుంచి విడిపించడానికి గరుడుడు అమృతభాండాన్ని తెచ్చిన పౌరాణిక గాథ త్యాగానికి, మాతృభక్తికి ప్రతీక.

గరుడ పంచమి రోజున స్త్రీలు తమ కుటుంబ శ్రేయస్సు కోసం ప్రత్యేక నోములు నోచుకుంటారు. సర్పాలకు అధిపతి అయిన నాగరాజుకు సవతి సోదరుడైన గరుత్మంతుణ్ణి పూజించడం ద్వారా సమస్త భయాలూ తొలగి, సకల ఐశ్వర్యాలూ సిద్ధిస్తాయని విశ్వసిస్తారు. నాగమాత కద్రువ, గరుత్మంతుడి తల్లి వినత.

**ప్రకృతి ధర్మానికి పట్టం**

నాగుల చవితి, నాగ చతుర్థి, గరుడ పంచమి పర్వదినాలను పరిశీలిస్తే.. మన సనాతన ధర్మంలో గొప్ప శాస్త్రీయ దృక్పథం ఉందని అవగతమవుతుంది. ఈ వేడుకలు కేవలం పూజలు, వ్రతాలకు మాత్రమే పరిమితం కాలేదు. నాగుల చవితి, నాగ చతుర్థి భయంతో కూడిన గౌరవాన్ని, ప్రకృతిలోని జీవుల మీద ఉండవలసిన కరుణను నేర్పుతాయి. గరుడ పంచమి ధర్మ రక్షణను బోధిస్తుంది. పరమేశ్వరుని మెడలో ఆభరణంగా ఉన్న సర్పం, విష్ణుమూర్తికి వాహనమైన గరుడుడు.. తమ సహజ శత్రుత్వాన్ని వీడి భగవంతుని సన్నిధిలో సమానంగా, వైరాలకు దూరంగా కనిపిస్తారు. ఇది ప్రకృతిలో వైరుధ్యాల మధ్య కూడా ఒక

# పవన్ కళ్యాణ్ గారు నా వర్క్ చూసి పర్సనల్‌గా పిలిచి మాట్లాడారు -

**సంగీత దర్శకుడు అజయ్ అరసాడ**

జన తెలంగాణ సినిమా

‘ఆయ్’, ‘సేవ్ ది టైగర్స్’, ‘వికటకవి’, ‘గుర్తుకొస్తున్నాయి’ వంటి అద్భుతమైన ప్రాజెక్ట్‌లతో సంగీత దర్శకుడిగా అజయ్ అరసాడ తెలుగు ప్రేక్షకుల్లో ఓ ముద్ర వేశారు. వరస ఆఫర్లతో మ్యూజిక్ డైరెక్టర్‌గా దూసుకుపోతోన్న అజయ్ అరసాడ తన సినీ జర్నీని పంచుకున్నారు. ఈ క్రమంలో ఆయన ఎన్నో విషయాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే..

మీ నేపథ్యం గురించి చెప్పండి?

మా ఫ్యామిలీ, నా రక్తంలోనే ఆర్ట్, మ్యూజిక్ ఉంది. మాది వైజాగ్. టీసీఎస్‌లో ఉద్యోగం కూడా చేశాను. ఏడేళ్లు జాబ్ చేశాను. అలా జాబ్ చేస్తుండగానే రెండు సినిమాలకు పని చేశాను. నాకు దేవీ శ్రీ ప్రసాద్ స్ఫూర్తి. మా అమ్మ, భార్య సపోర్ట్ వల్లే నేను ఈ ఇండస్ట్రీలోకి రాగలిగాను. వైజాగ్‌లోనే శ్రీ చరణ్ నాకు మంచి ఫ్రెండ్. ‘గూఢచారి’కి నన్ను కీబోర్డ్ ప్రోగ్రామర్‌గా తీసుకున్నాడు.

చిన్న చిత్రాల్ని చేస్తుండటంలో మీరు ఎదుర్కొన్న ఛాలెంజెస్ ఏంటి?

చిన్న చిత్రాలకు పని చేయడం వల్ల నాకు ఎక్కడా ఇబ్బంది కలగలేదు. మంచి ప్రొడక్షన్స్ కావడం వల్ల ఎప్పుడూ కూడా పేమెంట్స్ విషయంలో తేడా రాలేదు. ఈ క్రమంలో నాకు ఎలాంటి ఛాలెంజెస్ ఎదురు కాలేదు.

మీకంటూ ఓ ప్రత్యేకత ఏర్పడాలని ప్రయత్నిస్తున్నారా?

అన్ని రకాల జానర్‌లు, కథల్ని చేయాలని అనుకుంటున్నాను. నా వద్దకు వచ్చిన కథకు న్యాయం చేయాలని చూస్తాను. నా వద్దకు మాస్ కథ వస్తే.. మాస్ మ్యూజిక్ వస్తుంది. తమిళ్ నుంచి వస్తే కొత్తగా ఇస్తాడు, మలయాళం నుంచి వస్తే ఫ్రెష్‌గా ఇస్తారని ఇక్కడ కొంత మంది నమ్ముతారు.

బడ్జెట్‌ను పట్టి మ్యూజిక్ మారుతుందా?

ఒక్కో సింగర్ ఒక్కోలా ఛార్జ్ చేస్తారు. నా పాటకు ఎవరు సెట్ అవుతారు అని అనుకుంటే వారితోనే ప్రొసీడ్ అవుతాను. ఎందుకంటే ఫైనల్‌గా అది నా పాట. జీవితాంతం నిలిచే పోయే పాటగా ఉండాలని చూస్తాను. కెరీర్ స్టార్టింగ్‌లో అనురాగ్ కులకర్ణితో పాడిస్తా అని అంటే ఓ నిర్మాత వద్దని అన్నాడు. ఇప్పుడు ఆ నిర్మాతే అనురాగ్‌తో పాడించుకునే స్థాయిలో లేడు (నవ్వుతూ).

థియేటర్ కోసం పని చేసినప్పుడు, ఓటీటీ కోసం పని చేసినప్పుడు ఉండే తేడా, మీకు కలిగే ఫీలింగ్ ఏంటి?

మేం థియేటర్‌కి సరిపోయేలా మ్యూజిక్, స్కోర్ ఇస్తాం. దాన్ని చివరకు ఓటీటీలోకి తీసుకు వస్తారు. అప్పటి వరకు మేం పడిన కష్టం వృథా అవుతుంది. ‘వికటకవి’ని ఒకవేళ థియేటర్‌లో చూస్తే సౌండింగ్ పరంగా వేరే లెవెల్లో ఉంటుంది. ఓటీటీకి వచ్చే సరికి నేను చేసిన యాభై శాతానికి పడిపోతుంది.

మ్యూజిక్ మీద ఏఐ ప్రభావం ఎంత వరకు ఉంటుంది?

మ్యూజిక్ మీద ఏఐ ఎలాంటి ప్రభావాన్ని చూపించలేదు. ఏఐలో ఎంత ప్రాంప్టింగ్ ఇచ్చినా కూడా ఒకేలా ఉంటాయి. కొంత మంది నిర్మాతలు ఏఐ నుంచి ట్రాక్స్ పంపి.. ఇలా కావాలని అంటారు. అలాంటప్పుడు మేం ఎందుకు మీరే కొట్టుకోండి అన్నట్టుగా అనిపిస్తుంది (నవ్వుతూ). ఏఐని వాడి ఏ టెక్నీషియన్ అయినా పని చేయొచ్చు. కానీ ఏఐని వాడి ఎవరైనా మ్యూజిక్ డైరెక్టర్ అవ్వొచ్చని మాత్రం అనుకోకూడదు (నవ్వుతూ).

రీసెంట్‌గా పవన్ కళ్యాణ్ గారిని కలిశారు. ఏం మాట్లాడారు?

నేను జనసేన కార్యక్రమాలకు మ్యూజిక్ ఇస్తాను. మొన్న మోదీ గారిని ఆయన కలిసినప్పుడు ఓ స్కోర్ చేశాను. నా వర్క్ చూసి ఆయన పిలిపించారు. ఆయనతో నాతో పర్సనల్‌గా మాట్లాడారు. పొలిటికల్‌గా అయినా సరే పీకే క్రియేటివ్స్ బ్యానర్ కోసమైనా సరే పని చేద్దామని ఆయన అన్నారు.

జన సేన కోసం ఎప్పటి నుంచి పని చేశారు? ఆ అవకాశం ఎలా వచ్చింది?



వెంకట్ చిక్కాల అనే నా మిత్రుడు అక్కడ ఎడిటర్‌గా పని చేస్తున్నాడు. అలా నా ఫ్రెండ్ వల్ల ఆ అవకాశం వచ్చింది. బన్నీ వాస్ గారు కూడా నాతో చాలా వర్క్ చేయించారు. అక్కడి నుంచే నాకు ‘ఆయ్’ అవకాశం వచ్చింది.

మీరు బయట ఎక్కడా ఎందుకు కనిపించరు?

నాకు బయటకు వచ్చి నా పనితనం గురించి నేనే చెప్పుకోవడం నాకు నచ్చదు. నేను ఇంట్రోవర్ట్. ఎక్కువగా మాట్లాడను. ఈవెంట్లలో కనిపించను. సెల్ఫ్ ప్రమోషన్స్ చేసుకోవడం అన్నది నాకు తెలియదు.

పవన్ కళ్యాణ్ గారితో మీటింగ్ అని చెప్పిన వెంటనే మీ రియాక్షన్ ఏంటి?

నాతో ఆయన పర్సనల్‌గా ఎందుకు మాట్లాడతారు అని అనుకున్నా. కానీ మళ్లీ ఫోన్ చేసి మీటింగ్ గురించి చెప్పారు. ఓ ఐదారు నిమిషాలు మాట్లాడి, ఫోటో దిగేసి వస్తానని అనుకున్నా. కానీ నేను వెళ్లే సరికి ఆయన ఒక్కరే ఉన్నారు. దాదాపు అరగంట మాట్లాడారు. ఎన్నో విషయాలు చర్చించుకున్నాం. కలిసి చేయాల్సిన ప్రాజెక్ట్‌ల గురించి ఆయన చెప్పారు.

మీ దగ్గర ఉన్న ఓ వస్తువు గురించి ఆయన అడిగారని తెలిసింది?

నా దగ్గర కాఫీ మగ్ షేప్‌లో ఉండే ఓ బోస్ స్పీకర్ ఉంటుంది. ఇదేంటి ఆయన అడిగారు. దాన్ని పట్టుకుని సరదాగా చూసుకుంటూ నవ్వారు. ఇదేంటి కాఫీ కప్పులా ఉందని కామెడీ చేశారు. కాఫీ పట్టుకొచ్చావా? అని జోక్స్ వేశారు. ఈయనేంటి? నాతో జోక్స్ వేస్తున్నారు అని అనుకుని లోలోపల సంబరపడిపోయాను.

ఇప్పుడున్న దర్శకులతో పని చేయడం ఎలా అనిపిస్తుంది?

ఒకప్పుడు దర్శకులు సిట్యువేషన్ గానీ, కాన్సెప్ట్ గానీ చెప్పి ట్యూన్ కావాలని అనేవారు. కానీ ఇప్పుడు వస్తున్న చాలా మందికి అది తెలియడం లేదు. సీన్స్ గురించి చెప్తారు. కానీ సీన్‌లో ఏం చెప్పాలని అనుకుంటారు.. దాని కాన్సెప్ట్ ఏంటి? ఎలాంటి పాట కావాలని చెప్పలేకపోతోన్నారు.. సినిమా కాన్సెప్ట్‌ని కూడా మాకు సరిగ్గా వివరించలేక పోతోన్నారు. కాన్సెప్ట్ చెప్తే గానీ ఓ లిరిసిస్ట్ సాహిత్యాన్ని రాయలేడు, నేను ట్యూన్ ఇవ్వలేను.

మ్యూజిక్ విషయంలో క్రెడిట్స్ మిస్ అవ్వడం, వేరే వాళ్లకి క్రెడిట్స్ వెళ్లడంపై మీ అభిప్రాయం ఏంటి?

‘ఆయ్’ విషయంలో నాకు అలాంటి ఓ పరిస్థితి వచ్చింది. రామ్ మిర్యాల గారు కూడా రెండు పాటలు ఇచ్చారు. మిగతాది అంతా నేను చేశాను. కానీ పేరు మాత్రం ఆయనదే కనిపించేది. మీడియాలో అలా తప్పుగా వెళ్లింది. అందుకే ప్రతీ ఈవెంట్‌లో బన్నీ వాస్ గారు నా పేరుని చెబుతూ ఉండేవారు. మీడియాలో కొన్ని చోట్ల అలా వచ్చిన దాన్ని బన్నీ వాస్ గారు కరెక్ట్ చేయడానికి ప్రయత్నించారు. రీసెంట్‌గా ‘సేవ్ ది టైగర్స్’ ట్రైలర్‌లో నా పేరు కాకుండా ఎవరి పేరో కనిపించింది. నేను మాత్రం నా టీంలో ప్రతీ ఒక్కరికీ క్రెడిట్ ఇస్తాను.

పదేళ్ల జర్నీపై మీరు సంతృప్తిగా ఉన్నారా?

పేరుకి పదేళ్లు అయినా మధ్యలో చాలా టైంని కరోనా తినేసింది. నా ఈ జర్నీలో నా మీద నాకు నమ్మకం ఏర్పడింది. ఎలాంటి సినిమాకి అయినా మ్యూజిక్ ఇవ్వగలను. పెద్ద కమర్షియల్ మూవీకి కూడా అద్భుతమైన సంగీతాన్ని సమకూర్చగలను. ఈ పదేళ్లలో నేను ఈ కాన్ఫిడెన్స్‌ను సంపాదించుకున్నాను. సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్నాను.

## మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే ట్రిబ్యూట్ గా “పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్” సినిమా ఫస్ట్ సింగిల్ ‘మెగా సాంగ్..’ రిలీజ్

జన తెలంగాణ సినిమా

‘విరూపాక్ష’ ఫేమ్ డైరెక్టర్ కార్తీక్ దండు సోదరుడు వివేక్ దండు హీరోగా పరిచయమవుతున్న సినిమా “పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్”. ఈ చిత్రంలో సంగీర్తన విపిన్ హీరోయిన్ గా నటిస్తోంది. సప్తగిరి ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని క్యాండిడ్ ఫిలింస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.1 గా ప్రొడ్యూసర్ వివేకానంద్ వర్మ నిర్మిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ పీరియాడిక్ ఎంటర్ టైనర్ గా ఈ మూవీని దర్శకుడు సి.హెచ్. రవికిషోర్ రూపొందిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన ఈ సినిమా మోషన్ పోస్టర్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ నెల 22న మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆయనకు ట్రిబ్యూట్ గా “పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్” సినిమా మేకర్స్ తమ సినిమా ఫస్ట్ సింగిల్ ‘మెగా సాంగ్’ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో హీరో వివేక్ దండు మెగా కామ్రేడ్స్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పనసపల్లి రాజు పాత్రలో కనిపించనున్నారు.

మెగాస్టార్ చిరంజీవి సినిమా రిలీజ్ రోజున ఆయన అభిమాని అయిన పనసపల్లి రాజు, ఆయన మిత్రులు థియేటర్స్ దగ్గర చేసే సందడి నేపథ్యంగా ‘మెగా సాంగ్’ ను రూపొందించారు. ఈ పాటలో ‘ ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్ చిరంజీవి మెగాస్టార్, ఆడెవడన్నా ఈడెవడన్నా మెగాస్టార్ కు అడ్డెవడన్నా, ఒకటి రెండు మూడు, మా బాస్ ముందు ఎవడు..పనసపల్లి రాజు గాని అడ్డరా, చిరంజీవి తెలుగు ముద్దు బిడ్డరా, బాసుకు దండేసి బొట్టు పెట్టరా, దుమ్ములేపి పోద్ది చూడు జాతరా..’ వంటి మెగా ఫ్యాన్స్ చెప్పే స్లోగన్స్ నే లిరిక్స్ గా ‘మెగా సాంగ్’ డిజైన్ చేయడం విశేషం. ఈ పాటను మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎల్ రాజా మాంచి మాస్ బీట్ తో కంపోజ్ చేశారు. ఈ పాటలో మెగాభిమానిగా హీరో వివేక్ దండు మాస్ స్టెప్స్ తో ఆకట్టుకున్నారు.

రీసెంట్ గా రిలీజ్ చేసిన “పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్” సినిమా మోషన్ పోస్టర్ మూవీ లవర్స్ దృష్టిని బాగా ఆకర్షించింది. ఇప్పుడీ సాంగ్ కూడా ఇన్ స్టంట్ గా రీచ్ అయ్యేలా కనిపిస్తోంది.

నటీనటులు – వివేక్ దండు, సంగీర్తన విపిన్, సప్తగిరి, రాజా రవీందర్, బాబు మోహన్, వంశీధర్ గౌడ్, షైనింగ్ ఫణి, జబర్దస్త్ అశోక్, జబర్దస్త్ అప్పారావు, తదితరులు

టెక్నీషియన్స్

ఎడిటర్ – నరేష్ అడుపా

డీవోపీ – మోహన్ చారి

మ్యూజిక్ డైరెక్టర్ – ఎంఎల్ రాజా



బ్యానర్ – కాండిడ్ ఫిలింస్

ప్రొడ్యూసర్ – వి.వివేకానంద్ వర్మ

స్క్రిప్ట్, డైరెక్టర్ – సి.హెచ్. రవికిషోర్

పీఆర్ఓ – సురేష్ ( ఎస్ కె మీడియా )

## ప్రేమతో తీసిన ‘ప్రేమనే ఊరిలో’ సినిమాని అందరూ చూడాలని కోరుకుంటున్నాను - తణికెళ్ల భరణి

**టీజర్‌ను రిలీజ్ చేసిన ప్రముఖ నటుడు తణికెళ్ల భరణి**

జన తెలంగాణ సినిమా

మహారత్న ప్రొడక్షన్స్, ఎస్‌కే పిక్చర్స్, వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లపై చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా నిర్మించిన చిత్రం ‘ప్రేమనే ఊరిలో’. ఈ సినిమాకి మనోజ్ కుమార్ కథ, కథనం, దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీరామ్, రమిక శివ, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను తణికెళ్ల భరణి విడుదల చేశారు. ఈ మేరకు

తణికెళ్ల భరణి మాట్లాడుతూ .. ‘సురేష్ కొండేటి సామాన్య జర్నలిస్ట్ నుంచి పత్రికాధినేతగా ఎదగడం మామూలు విషయం కాదు. ‘సంతోషం’ అనే పేరులోనే ఓ పాజిటివిటీ ఉంది. ‘ప్రేమనే ఊరిలో’ చిత్రంతో తండ్రి గొప్పదనం చక్కగా చూపించారనిపిస్తోంది. నేను గతంలో చెప్పిన నాన్న మీద కవిత ఎంతగానో ప్రాచుర్యం పొందింది. తండ్రే తల్లిలా పెంచిన కథతో ‘ప్రేమనే ఊరిలో’ సినిమాని తీశారు. ప్రేమతో దేన్నైనా సాధించగలం. అలాంటి ప్రేమతో తీసిన ఈ చిత్రాన్ని అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.

నిర్మాత చందు శ్రీనివాస్ మాట్లాడుతూ .. ‘మంచి సినిమా ఇవ్వాలనే ఉద్దేశంతోనే ‘ప్రేమనే ఊరిలో’ సినిమాని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నాం. మా టీజర్‌ను విడుదల చేసిన తణికెళ్ల భరణి గారికి థాంక్స్’ అని అన్నారు.

సురేష్ కొండేటి మాట్లాడుతూ .. “ప్రేమనే ఊరిలో’ టీజర్ చూసిన తర్వాతే ఈ చిత్రాన్ని తెలుగు వారికి అందించాలని నిర్ణయించుకున్నాం. ఈ టీజర్‌కి శ్రీకాంత్ గారి వాయిస్ ఓవర్



అద్భుతంగా కుదిరింది. మా కోసం టీజర్ రిలీజ్ చేసిన తణికెళ్ల భరణి గారికి ధన్యవాదాలు. నాన్న ఎందుకో వెనకబడ్డారు అంటూ తణికెళ్ల భరణి గారు చెప్పిన మాటలు ఎప్పటికీ నిలిచిపోయింది. ఈ టీజర్ చూసిన తర్వాత నేను ఆయనతోనే ఈ టీజర్‌ను రిలీజ్ చేయాలని అనుకున్నాను. మా కోసం ఆయన టీజర్‌ను రిలీజ్ చేశారు. ది బెస్ట్ మ్యూజికల్ లవ్ స్టోరీగా ఈ చిత్రం నిలుస్తుందని నమ్మకంగా ఉన్నాం’ అని అన్నారు.

ఖ+ఖీ, కాంతారా వంటి చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ చిత్రానికి సంభాషణలు రాశారు. ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల పాటలను రచించారు. సునద్ గౌతమ్ సంగీతం అందిస్తుండగా, రాజ్‌కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కథ, ప్రేమ, భావోద్వేగాలు, బలమైన పాత్రలు, అందమైన పల్లె నేపథ్యంతో పాటు సురేష్ కొండేటి కంటెంట్ సెలక్షన్‌కు ఉన్న ప్రత్యేక గుర్తింపు తో ‘ప్రేమనే ఊరిలో’ మరో మంచి చిత్రంగా నిలుస్తుందనే అంచనాలు నెలకొన్నాయి.

## శ్రీమతి షావుకారు జానకి ఆత్మకు శాంతి చేకూరాలి

**పవన్ కళ్యాణ్‌ఉప ముఖ్యమంత్రి**

జన తెలంగాణ సినిమా

ప్రముఖ నటి శ్రీమతి షావుకారు జానకి గారు కన్నుమూశారని తెలిసి చింతించాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. సినిమా పేరునే ఇంటి పేరుగా మార్చుకున్న నటి శ్రీమతి జానకి గారు. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో సుమారు 400 చిత్రాల్లో నటించారు. కథానాయికగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా విభిన్న పాత్రలు పోషించారు. శ్రీమతి షావుకారు జానకి గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

(పవన్ కళ్యాణ్)

ఉప ముఖ్యమంత్రి



## షావుకారు జానకిగారితో మా అనుబంధం ప్రత్యేకం -

**నందమూరి బాలకృష్ణ**

జన తెలంగాణ సినిమా



మహానటి షావుకారు జానకిగారు తుదిశ్వాస విడిచారన్న వార్త తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యాను. జానకిగారితో మా నందమూరి కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉంది. నాన్నగారు హీరోగా రిలీజైన తొలి చిత్రం ‘షావుకారు’తోనే ఆమె ‘షావుకారు జానకి’గా సుప్రసిద్ధులయ్యారు. అలా నాన్నగారికి జానకిగారు తొలి హీరోయిన్, అలాగే ఆమె తొలి కథానాయకుడు ఆయన. నాన్నగారితో అనేక చిత్రాల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు జానకిగారు. మా యన్.ఏ.టి. బ్యానర్ లో రూపొందిన తొలి చిత్రం ‘పిచ్చిపుల్లయ్య’లో కీలక పాత్ర ధరించారు. ‘పాండురంగ మహాత్మ్యం’ నుంచీ యన్.ఏ.టి. బ్యానర్ లోగోలో శ్రీవేంకటేశ్వర స్వామి విగ్రహానికి కుడివైపును జానకిగారు కూర్చుని తెరపై కనిపించడం విశేషం. నేను ‘తాతమ్మకల’లో మహానటి భానుమతి మునిమనవడిగా నటిస్తూ పరిచయమయ్యాను. ఆ తరువాత “రామ్ – రహీమ్, వేములవాడ భీమకవి” చిత్రాల్లో షావుకారు జానకిగారితో నటించే అదృష్టం నాకు దక్కింది. మన దేశంలో 75 ఏళ్ళ సుదీర్ఘ నటనాప్రస్థానం చూసిన ఆర్టిస్ట్ షావుకారు జానకిగారు ఒక్కరే అనుకుంటాను. అంతటి సుదీర్ఘ నటనాజీవితంలో ఎన్నెన్నో మరపురాని పాత్రల్లో జనాన్ని మెప్పించారు జానకిగారు. ఆ మహానటి మరణం నాకు వ్యక్తిగతంగా తీరనిలోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775